క్లుప్తంగా

వైభవంగా పారువేట



అశ్వవాహనంపై సపరివారంగా పారువేటకు బయలుదేరిన శ్రీరామచంద్రుడు

ఆత్మకూరురూరల్: మండలంలోని అప్పారావు పాళెంలో ఐదు రోజులుగా జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సీతారామలక్ష్మణులకు పెన్నానదిలో చక్రస్నానం, అనంతరం వసంతోత్సవం నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని అశ్వవాహనంపై విశేష పుష్పాలంకరణతో ఆశీనులను చేసి బాణసంచా సందడితో పారువేటకు తీసుకెళ్లారు. మహిళలు స్వామి వారికి మంగళహారతులు పట్టి నైవేద్యాలు సమర్పించారు.

సర్వే హద్దురాళ్ల ఏర్పాటు పరిశీలన



హద్దురాళ్లను పరిశీలిస్తున్న ఆర్డీఓ కరుణకుమారి

చేజర్ల: మండలంలోని గొల్లపల్లిలో జరుగుతున్న రీ సర్వేలో భాగంగా హద్దురాళ్ల ఏర్పాటును ఆత్మకూరు ఆర్డీఓ కరుణకుమారి మంగళవారం పరిశీలించారు. త్వరితగతిన హద్దు రాళ్లు ఏర్పాటు పూర్తికావాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. సిబ్బందికి రీసర్వేపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివకృష్ణయ్య, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే ఆత్మకూరు ఏ నరసింహమూర్తి, గొల్లపల్లి గ్రామ సర్వేయర్ మనోజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణ



విద్యార్థులతో కోడ్, డీకోడ్‌ను చెప్పిస్తున్న దృశ్యం

సోమశిల (చేజర్ల): అనంతసాగరంలోని గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు జరుగుతున్నాయి. మంగళవారం కోడ్, డీకోడ్‌పై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం వైద్య సిబ్బంది ఆరోగ్య సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో అనంతసాగరం సచివాలయం బిట్–1 సంక్షేమ, విద్య అసిస్టెంట్ బి మురళి, ఏఎన్ఎం మస్తాన్‌బి, లైబ్రేరియన్ నారాయణరావు పాల్గొన్నారు.


ఉచిత ఖత్నాలకు విశేష స్పందన



ఖత్నాలు చేయించుకున్న ముస్లిం చిన్నారులతో నాయకులు

ఆత్మకూరు: పట్టణంలోని బీఎస్సార్ సెంటర్‌లోని ఈద్గా మైదానంలో మంగళవారం ఆవాజ్ ఆధ్వర్యంలో ముస్లిం చిన్నారులకు ఉచిత ఖత్నాలు (ఒడుగులు) నిర్వహించారు. సుమారు 70 మంది ముస్లిం పేద పిల్లలకు ఖత్నాలు చేసి, ఒక్కొక్కరికి రూ.500 విలువైన ఆహార వస్తువులను అందజేశారు. ఏటా ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఉచిత ఖత్నాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ వారు తెలిపారు. తొలుత ఈద్గా మైదానంలో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం ఖత్నాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంపీ చిస్తీ, కార్యవర్గ సభ్యులు ఎస్‌కే రషీద్, పి.యస్దానీ, వివిధ పార్టీల నాయకులు షేక్ సర్దార్, సయ్యద్ జమీర్, షబ్బీర్, ఎ.డేవిడ్‌రాజు, ఎం.నాగేంద్ర, అమీర్ బాషా, మస్తాన్, అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు సత్కారాలు



కరటంపాడు సచివాలయంలో వలంటీర్లకు ప్రశంసా పత్రాలు అందజేసిన ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు

ఆత్మకూరురూరల్: మండలంలోని చెర్లోయడవల్లి, బోయలచిరివెళ్ల, కరటంపాడు సచివాలయాల్లో మంగళవారం వలంటీర్లకు వందనం కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఓలు గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే లక్ష్యంగా జగన్ పాలన

- గడప గడపకు మన ప్రభుత్వంలో
- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

చేజర్ల (సోమశిల): పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మంగళవారం అనంతసాగరం మండలంలోని కొత్తపల్లి సచివాలయ పరిధిలో కొత్తపల్లి, వడ్డిపాళెం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేకు మహిళలు, కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. వడ్డిపాళెంలో వెంకయ్యస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వడ్డిపాళెంలో ఇళ్లు, రోడ్లు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల కోసం అందజేస్తున్న ప్రతి సంక్షేమ పథకం ప్రతి ఇంటికి తప్పకుండా అందుతుందని తెలిపారు. దేశంలో ఇలా నేరుగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో 15 వేల గృహాలు మంజూరయ్యాయని, త్వరలోనే నిర్మాణాలు చేపడుతామన్నారు రోడ్లు, డ్రైనేజీలు సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు కూడా తప్పకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలకు, సంక్షేమ లబ్ధిదారులకు పథకాల బుక్‌లెట్‌ను అందించారు. ఎంపీపీ పెయ్యాల సంపూర్ణమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి బిజివేముల ఓబుల్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కేతా రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ ఏ సుధాకర్‌రెడ్డి, పి శ్రీనివాసులు, కొత్తపల్లి సర్పంచ్ సీహెచ్ ఓబులమ్మ, ఉప సర్పంచ్ సూరా రామిరెడ్డి, ఎంపీటీసీ సూరా వెంకటసుబ్బమ్మ, బొమ్మవరం సర్పంచ్ కే లక్ష్మీదేవి, ఉప సర్పంచ్ నారాయణరెడ్డి, ఎంపీడీఓ మధుసూదనరావు, తహసీల్దార్ రమణరావు, ఎంఈఓ బాలకృష్ణారెడ్డి, నాయకులు బత్రెడ్డి జనార్దన్‌రెడ్డి, చిలకా కృష్ణారెడ్డి, నారసింహారెడ్డి, ఈశ్వరయ్య, రేవూరు ఉప సర్పంచ్ పి.నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్లు చరిత్ర సృష్టించారు

- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

దగదర్తి (కావలి): ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచిన వలంటీర్లు సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. దగదర్తి మండలంలోని ఉలవపాళ్ల, కొత్తపల్లి కౌరుగుంట, దగదర్తి, తురిమెర్ల, శ్రీరామపురం తదితర పంచాయతీల్లో వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే మంగళవారం పాల్గొన్నారు. వలంటీర్లను శాలువాలతో సత్కరించి ప్రశంసించారు. ప్రభుత్వ పథకాలను పేదలకు చేరువ చేయడంలో, కరోనా కట్టడిలో వలంటీర్లు అందించిన సేవలు దేశానికే స్ఫూర్తిదాయకంగా నిలిచాయని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరువ చేసే క్రమంలో భాగంగా దేశంలో ఎక్కడా లేని విధంగా వలంటీర్ల వ్యవస్థకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. సీఎం నమ్మకాన్ని వమ్ము చేయకుండా వలంటీర్లు పారదర్శకంగా వ్యవహరిస్తూ సంక్షేమ పథకాల అమల్లో కీలకంగా మారారని తెలిపారు. క్షేత్ర స్థాయిలో పేదలను గుర్తించడం, ప్రభుత్వ పథకాలు అందేలా చూడడం, ప్రతి నెలా ఇంటి వద్దనే పింఛన్లు అందించడం, తదితర కార్యక్రమాలతో వలంటీర్లు ప్రజాబంధువులుగా గుర్తింపు తెచ్చుకున్నారని అభినందించారు. కోవిడ్ సమయంలో వలంటీర్లు అందించిన సేవలు దేశ వ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నాయని తెలిపారు. కోవిడ్ కట్టడితో పాటు బాధితులకు అండగా నిలిచే విషయంలో కూడా వలంటీర్లు కీలకంగా పనిచేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తాళ్లూరి ప్రసాద్‌నాయుడు, స్థానిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి కాకాణికి వీఏఏల వినతి



కాకాణిని కలిసి సత్కరిస్తున్న వ్యవసాయ శాఖ అసోసియేషన్ నాయకులు

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు సబ్ డివిజన్ వ్యవసాయశాఖ సహాయకుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నెల్లూరులో వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కలిసి తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకుడు బ్రహ్మేంద్ర మాట్లాడుతూ వీఏఏల ప్రొబేషన్ డిక్లయిర్ చేయడం, రైతు భరోసా కేంద్రాలకు కేటాయించిన ఆర్‌బీకే మిత్రల సమస్యలు, పంట నమోదులో శాఖల వారీ అజమాయిషీపై విజ్ఞప్తి చేశారు. మంత్రి కాకాణి సానుకూలంగా స్పందించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు మహేష్, ఎస్దానీ, హసన్‌కుమార్, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలతో సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి

ఆత్మకూరురూరల్: సచివాలయ వలంటీర్లు, సిబ్బంది సమష్టిగా పనిచేసి ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెన్నవాడ సచివాలయంలో మంగళవారం ఎంపీడీఓ శ్రీనివాసులుతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ సర్వే ద్వారా వెన్నవాడ సచివాలయం పరిధిలో 260 సమస్యలను గుర్తించగా ఇప్పటికే 200 సమస్యలు పరిష్కరించామన్నారు. ప్రాధాన్య క్రమంలో మిగిలిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పడకండ్ల సర్పంచ్ మాముడూరు నరసింహులు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, భాను, వీఆర్‌ఓ లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు దిశించర్ల ప్రసాద్, బలరామిరెడ్డి, దాడి శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులంటే లెక్కలేదా?



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అనురాధ

కొండాపురం: ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా ప్రజాప్రతినిధులు అడిగిన సమస్యలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, లెక్క చేయకుండా అడ్డగోలుగా మాట్లాడడం పద్ధతి కాదని ఎంపీడీఓ ఎం.బ్రహ్మయ్య అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బొడ్డు అనురాధ అధ్యక్షత మండల సమావేశం జరిగింది. స్థానిక పీహెచ్‌సీ సీహెచ్‌ఓ చెంచురామయ్య ఆరోగ్య పథకాలను వివరించే సమయంలో గొట్టిగొండాలపాళెం సర్పంచ్ కోవి మాల్యాద్రి తమ గ్రామంలో ఆరోగ్య సిబ్బంది ఇప్పటి వరకు ఎలాంటి వైద్యశిబిరాలు నిర్వహించలేదని, గ్రామ ప్రజలకు వైద్యం అందించలేదని ఆరోపించారు. దీంతో సీహెచ్‌ఓ మీరు చెప్పినప్పుడల్లా వైద్య సేవలు అందించలేమనడంతో ఎంపీడీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు అడిగిన సమస్యలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజాప్రతినిధులు స్కూల్ పిల్లలు కాదన్నారు. ఇకపై సమావేశానికి వచ్చే సమయంలో ముందుగా పంచాయతీలకు వెళ్లి సమస్యలు తెలుసుకుని ఏ విధంగా పరిష్కరించాలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కర మార్గం తెలపాలన్నారు. అనంతరం పలు శాఖల అధికారులు జరిగే, జరగబోయే అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ హుస్సేన్, పీఆర్ ఏఈ శ్రీనివాసులు, ఎంఈఓ కె రవికుమార్, ఐకేపీ ఏపీఎం మనోహర్, ఏపీఓ చెంచయ్య, హౌసింగ్ ఇన్‌చార్జి ఏఈ ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జిలాని బాషా, పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సమగ్రంగా భూముల రీసర్వే



కోదండరామపురంలో హద్దురాళ్లను పరిశీలిస్తున్న కావలి ఆర్డీఓ శీనానాయక్

జలదంకి: జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకం కింద భూముల రీసర్వేను సమగ్రంగా చేపడుతున్నట్లు కావలి ఆర్డీఓ శీనానాయక్ తెలిపారు. మంగళవారం ఆయన కోదండరామపురంలో భూముల రీసర్వే అనంతరం ఏర్పాటు చేసిన హద్దురాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ జలదంకి మండలంలో తొలి విడతలో కోదండరామపురం, కృష్ణాపాడు గ్రామాల్లో రీసర్వే చేపట్టామన్నారు. అందుకు సంబంధించి భూముల హద్దురాళ్ల ఏర్పాటుతో పాటు ఆన్‌లైన్‌లో సమగ్ర వివరాల నమోదు తదితర కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు. కేశవరంలో భూముల రీసర్వే చేసి రికార్డులను సరి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం చినక్రాక సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ పద్మావతి, ఆర్ఐ శ్రీజ, సర్వేయర్ బాషా, వీఆర్వో బాలకోటయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కావలిలోనే పాలిటెక్నిక్ కౌన్సెలింగ్

కావలి రూరల్: గతంలో పాలిటెక్నిక్ కౌన్సిలింగ్, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నెల్లూరులో నిర్వహించే వారని, అయితే ప్రస్తుతం కావలి మండలం రుద్రకోటలో ఉన్న పాలిటెక్నికల్ కళాశాలలోనే నిర్వహిస్తామని ఆ కళాశాల ప్రిన్సిపల్ ఎ.సునీల్‌కుమార్ ప్రియా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెక్నికల్ ఎడ్యుకేషనల్ కమిషనర్ చదలవాడ నాగరాణి ఆదేశాలతో కావలి గవర్నమెంట్ పాలిటెక్నిక్‌ను ఈ ఏడాది నుంచి కౌన్సెలింగ్ కేంద్రంగా ప్రకటించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

చేజర్ల సచివాలయంలో ఆర్డీఓ తనిఖీ



సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న ఆర్డీఓ

చేజర్ల: చేజర్ల సచివాలయాన్ని ఆర్డీఓ కరుణకుమారి మంగళవారం తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది రికార్డులను పరిశీలించారు. ప్రజాసేవలో సచివాలయాలు ముఖ్య పాత్ర పోషించాలని, గ్రామాల అభివృద్ధికి సచివాలయాలు తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలలిత, తహసీల్దార్ శివకృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి బి రామయ్య పాల్గొన్నారు.


త్రుటిలో తప్పిన ప్రమాదం

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): మండలంలోని నందవరంలో ఉన్న ఎకో బయో ప్రాడెక్ట్ ఫ్యాక్టరీలో లారీ రివర్స్ చేసే సమయంలో త్రుటిలో ప్రమాదం తప్పింది. ఈ ఘటన మంగళవారం తెల్లవారుజామున జరిగింది. మర్రిపాడు ఎస్సై విశ్వనాథరెడ్డి సమాచారం మేరకు.. సానుఖాన్ తన కుటుంబంతో కలిసి రాత్రి వేళ ఫ్యాక్టరీ ఆరుబయట నిద్రిస్తుండగా లోడింగ్ నిమిత్తం వచ్చిన లారీ వెనుక వైపు రివర్స్ చేసుకుంటూ నిద్రిస్తున్న వారిపైకి వెళ్లింది. గమనిస్తున్న కొందరు కేకలు వేయడంతో డ్రైవర్ లారీని ఆపాడు. అప్పటికే సానుఖాన్‌కు లారీ తగలడంతో రక్తగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రాథమిక వైద్యం అందించారు.

మార్టు ప్రారంభం నేడు

వింజమూరు (ఉదయగిరి): వింజమూరులోని చెక్‌పోస్టు సమీపంలో బుధవారం వెలుగు పొదుపు మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మార్ట్‌ను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో జేసీ కూర్మనాథ్, పీడీ సాంబశివారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే ధ్యేయం



ఆత్మీయ సమావేశంలో ధనుంజయరెడ్డి

నెల్లూరు (దర్గామిట్ట): ఉదయగిరి నియోజకవర్గంలో భారీ మెజార్టీతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని డీసీసీబీ మాజీ చైర్మన్, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు మెట్టుకూరు ధనుంజయరెడ్డి పేర్కొన్నారు. నగరంలో ఉదయగిరి నేతలతో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు తాను అండగా ఉంటానని చెప్పారు. అనంతరం ఆయన్ను సత్కరించారు. పార్టీ నేతలు గురవారెడ్డి, మాల్యాద్రి, అమరజీవిరెడ్డి, రాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

ఉదయగిరి: మండలంలోని గ్రామ సచివాలయ ఉద్యోగులు అంకితభావంతో పని చేయాలని ఎంపీడీఓ ఐజాక్‌ప్రవీణ్ అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని అప్పసముద్రం, కొండాయపాళెం సచివాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేయాలన్నారు.

జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం



జగనన్న సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

అల్లూరు: సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ అన్నారు. అల్లూరు నగర పంచాయతీ దసరాదేవాలయం, రాజులవారి వీధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగేళ్లుగా పేదలకు పలు రకాల పథకాల ద్వారా నేరుగా బ్యాంకు ఖాతాలకు నగదు జమచేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా సచివాలయాల ద్వారా ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రజల స్వగ్రామాలకు పరిపాలనను చేరువ చేయడమే కాకుండా సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపకుండా ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం అందజేయడం సీఎం జగన్‌మోహన్ రెడ్డి తప్ప ఇంకెవరూ చేయలేరన్నారు. ప్రజల కోసం నిరంతరం పరితపించే జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి వచ్చే ఎన్నికల్లో అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బీజేపీ నేతలు అదుపుగా మాట్లాడాలి

వార్డు నంబర్‌గా కూడా గెలవలేని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తనపై దుష్ప్రచారం చేయడం హాస్యాస్పదం అన్నారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని లేకుంటే ప్రజలే వారిని తరిమికొట్టే రోజులు దగ్గరున్నాయన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కావలి పర్యటన సందర్భంగా కాన్వాయ్‌ను అడ్డుకోవాలని ఓవరాక్షన్ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, వైస్ ఏఎంసీ చైర్మన్ ఊటు శ్రీకాంత్‌రెడ్డి, కమిషనర్ ఫణికుమార్, నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్, మేడా కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతమైన జగనన్న విద్యాకానుకలు



మాట్లాడుతున్న ఏఎంఓ సుధీర్‌బాబు

మర్రిపాడు(ఆత్మకూరురూరల్): గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జూన్ నుంచి ప్రారంభం కానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందించే జగనన్న విద్యా కానుకల విషయంలో నాణ్యతలో రాజీ లేకుండా పంపిణీ చేస్తామని జిల్లా విద్యాశాఖ అకడమిక్ మానటరింగ్ అధికారి సుధీర్‌బాబు అన్నారు. మర్రిపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుక స్టాక్ పాయింట్‌ను కావలి డిప్యూటీ డీఈఓ హరిప్రసాద్‌తో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందించే విద్యాకానుకలైన యువఫాం, బూట్లు, బ్యాగులు, పుస్తకాలు, డిక్షనరీలు గతంలో కన్నా మరింత నాణ్యతగా ఉంటాయన్నారు. మండల స్థాయి కమిటీ సభ్యులు డేమేజీలు లేని విద్యా పరికరాలను పాఠశాలలు పునః ప్రారంభించేలోగా విద్యార్థులకు అందించేందుకు పరిశీలిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మర్రిపాడు ఎంఈఓ మాలకొండలరావు, జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆటోల స్టాండ్‌కు స్థలం చూపండి

- సీఐటీయూ ఆధ్వర్యంలో డీఎస్పీకి వినతి



డీఎస్పీకి వినతి పత్రం అందించేందుకు కార్యాలయం వద్ద ఉన్న ఆటో యూనియన్ నాయకులు

ఆత్మకూరు: పట్టణంలోని నిర్మాణంలో ఉన్న మున్సిపల్ బస్టాండ్, సోమశిల రోడ్డు సెంటర్లలో ఆటోలు నిలుపుకునేందుకు స్థలం కేటాయించాలని ఆత్మకూరు డీఎస్పీ ఎన్.కోటారెడ్డికి సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఇటీవల సోమశిల రోడ్డు సెంటర్‌లో వాహనాలను నియంత్రించే క్రమంలో ఆటోలకు స్థలం లేకుండా పోయిందని, దీంతో వారి జీవనాధారం దెబ్బతింటోందని అధికారులు సహృదయంతో ఆలోచించి, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా మున్సిపల్ బస్టాండ్ సమీపంలోనూ, సోమశిల రోడ్ సెంటర్‌లోనూ కొంత స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు ఎ.నాగయ్య, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి సత్కారం



ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని శాలువాతో సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మర్రిపాడు (ఆత్మకూరురూరల్): జర్మనీ పర్యటన ముగించుకుని స్వగ్రామం మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లికి చేరుకున్న ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని పలు మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. కార్యక్రమంలో కృష్ణాపురం, సింగనపల్లి, మాజీ సర్పంచ్‌లు ముటు కుందు లక్ష్మీరెడ్డి, గోపవరం కాశీరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొనంకి శ్రీనివాసులు నాయుడు, పెమ్మసాని శ్రీనివాసులునాయుడు, ఒంగోలు శ్రీనివాసులురెడ్డి, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పరిష్కారానికి సత్వరమే చర్యలు

- ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ రంగనాథ్



ప్రజాప్రతినిధులు, అధికారులతో మాట్లాడుతున్న ఎస్‌ఈ రంగనాథ్

ఉదయగిరి: ఉదయగిరిలో తాగునీటి సమస్య పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ రంగనాథ్ తెలిపారు. స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో మంగళవారం ఆయన పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారంపై జిల్లా కో–ఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసరావు, డీఈ లక్ష్మణ్, ఏఈ నరసింహులుతో సమీక్షించారు. ఎస్‌ఈ మాట్లాడుతూ ఇటీవల జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో తాగునీటి సమస్యపై జిల్లా కో–ఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్ కలెక్టర్, మంత్రి కాకాణి దృష్టికి తెచ్చారన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయగిరికి వచ్చి సమస్య తీవ్రతను పరిశీలించామన్నారు. పట్టణంలో తాగునీటి సమస్య ఉన్నందున ప్రతి రోజూ సురక్షిత మంచినీరు సరఫరా చేసేందుకు గతంలో ఆనకట్టలో ఉన్న బోర్లను పునరుద్ధరిస్తామని చెప్పారు. జీజీఎంపీ నిధులు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వీలైనంత త్వరగా పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కరించే దిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

పసుపు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



ఆందోళన చేస్తున్న పసుపు రైతులు

ఉదయగిరి: ఉదయగిరిలో పసుపు రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కృష్ణారెడ్డిపల్లిలో పసుపు రైతులు ఆందోళన చేపట్టారు. రైతుసంఘం నాయకుడు కాకు వెంకటయ్య మాట్లాడుతూ ఉదయగిరి మండలంలోని కొండకింద ప్రాంతాల్లో విస్తారంగా పసుపు సాగు చేశారన్నారు. దిగుబడి వచ్చిన పంటను అమ్ముకోలేక నిల్వ ఉంచుకునే వసతి లేక పంట పొలాల్లోనే ఉంచుకుని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారన్నారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధరతో దిగుబడిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

వలంటీర్లు మరింత బాధ్యతగా పనిచేయాలి



ఉదయగిరి: వలంటీర్లు మరింత బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, తహసీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి కోరారు. మండలంలోని అప్పసముద్రం, ఉదయగిరి బిట్–2 సచివాలయాల పరిధిలో మంగళవారం వలంటీర్లను అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. వలంటీర్ల సేవలను గుర్తించి సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.సామ్రాజ్యం, ఈఓ నరసయ్య, స్థానికులు పాల్గొన్నారు.